# అడ్డూ అదుపూ లేకుండా ఆకతాయిల ఆగడాలు..

**-మద్యం, గంజాయి సేవించి రోడ్లపైనే హల్‌చల్**
**-కత్తులతో, రాడ్లతో స్థానికులపై వీరవిహారం**
**-చోద్యం చూస్తున్న స్థానిక పోలీసులు**

**పంజగుట్ట, అక్టోబర్ 15 (ప్రభాతవార్త):**
జూబ్లీహిల్స్ పరిధిలో సైకో వీరంగం.. ఎస్పీఆర్ హిల్స్‌లో తాగిన మైకంలో ఓ వ్యక్తి కత్తితో హల్‌చల్..ఇందిరానగర్ బస్తీలో అతిగా మద్యం, గంజాయి సేవించి తాగుబోతుల పైశాచికత్వం.. మధురానగర్‌లో మహిళలపై తరచుగా వైన్‌షాప్ వద్ద వేధింపులు...ఇలా చెప్పుకుంటూ పోతే రోజుకొక ఘటన..ఆయా ప్రాంతాలలో జరుగుతూనే ఉన్నాయి. బాధితులు మాత్రం చాలావరకు చాలా సందర్భాలలో పోలీసుల దాకా ఈ విషయాలను తీసుకెళ్ళకుండా భయపడి మిన్నకుండిపోతున్నారు.నగర పోలీసు విభాగం పశ్చిమ మండలం పోలీసు పరిధిలోని పలు ప్రాంతాలలో ఆకతాయిలు, పోకిరీలు, తాగుబోతులు, గంజాయి సేవించిన వారి ఆగడాలకు అడ్డూ అదుపూలేకుండా పోతుంది. దీంతో ఇలాంటి బ్యాచ్‌లు ఉన్న ప్రాంతాలలో ఒంటరిగా మహిళలే కాదు మగవారు పోవాలన్నా భయకంపితులవుతున్నారు.
బంజారాహిల్స్ రోడ్డునంబర్ 2లోని ఇందిరానగర్‌లో గత ఆదివారం రాత్రి కొంతమంది తాగుబోతులు బస్తీలో అర్థరాత్రి వరకు మద్యం సేవించి ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటూ రామారావు హాస్పిటల్ వద్ద పార్కింగ్ చేసిన కారుతో పాటు మినీ డీసీయం వ్యాన్‌ను ధ్వంసం చేశారు. గతంలో కూడా ఈ ప్రాంతంలో పలుమార్లు ఆకతాయిలు గంజాయి సేవిస్తూ ఆగడాలు చేస్తున్నారని స్థానికులు పోలీసులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకున్న నాధుడే కరువయ్యాడని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు....
అదేవిధంగా బుధవారం జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్ పరిధిలో ఓ సైకో వీరంగం సృష్టించి స్థానికంగా భయానక వాతావరణం సృష్టించాడు. కత్తితో భయిరంగంగా ఓ మహిళ ఇంటికి వచ్చి చంపుతా అంటూ బెదిరింపులకు దిగడంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.మత్తు కలిగించే టాబ్లెట్లు వేసుకున్న ఆ నిందితుడు స్థానికంగా టైలర్‌గా పనిచేస్తాడని స్థానికులు తెలిపారు.గత మూడురోజుల క్రితమే ఒకసారి మహిళకు బెదిరింపులు ఇక్కడే రావడంతో పోలీసులు అతనిని స్టేషన్‌కు పిలిపించి మందలించి వదిలేసినట్లు సమాచారం..
బుధవారమే బోరబండ పోలీసుస్టేషన్ పరిధిలో తాగిన మైకంలో ఓ వ్యక్తి కత్తి చేతపట్టుకుని రోడ్లపై వీరవిహారం చేశాడు.బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్పీఆర్‌హిల్స్‌లో ఆ వ్యక్తి స్థానిక యువకులతో వాగ్వాదానికి దిగాడు. మాటా మాటా పెరగడంతో అక్కడనుండి వెళ్ళిపోయి మళ్ళీ తల్వార్‌తో తిరిగి వచ్చాడు. ఆ వ్యక్తి ఎవరో, ఎక్కడ నుండి వచ్చాడో..తల్వార్‌తో ఎందుకు హంగామా చేస్తున్నాడో అర్థంకాక స్థానికులు భయకంపితులయ్యారు. స్థానికులు పోలీసులకు ఈ విషయమై వెంటనే సమాచారం ఇచ్చినా పోలీసులు ఆ ఛాయలకు కూడా రాలేదని స్థానికులు అంటున్నారు...
మధురానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో రోజు తాగుబోతుల ఆగడాలు మితిమీరిపోతున్నాయి. ముఖ్యంగా మధురానగర్ పీఎస్ పరిధిలోని స్టేట్ హోం పక్కన ఓ వైన్‌షాప్ ఉంది. రోడ్డుకు ఎదురుగా ఖాళీ స్థలంలో పర్మిట్ రూమ్ ఏర్పాటు చేశారు. ప్రధాన రహదారి అది మెట్రో దిగి కాలనీలోకి వెళ్లే ప్రధాన రహదారి కావడంతో నిత్యం మహిళలు, విద్యార్థినులు ఆ ప్రాంతంలో రాకపోకలు సాగిస్తుంటా. మంగళవారం సాయంత్రం ఇక్కడ తాగుబోతులు రంకెలు వేసుకుంటూ రోడ్డుపై నానా హంగామా చేశారు. దీంతో ఆ రోడ్డున వెళ్ళే మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ పరిస్థితిని గమనించిన స్థానికులు, కాలనీ వాసులు ఎన్నిసార్లు పోలీసులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకున్న పాపాన పోలేదని మధురా నగర్ కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు...
ఫిలింనగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని బస్తీలు, మురికివాడలలో గంజాయి బ్యాచ్‌లు అడ్డూ అదుపూలేకుండా తమ ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్నారు. చిన్న చిన్న విషయాలకే పెద్దఎత్తున గొడవలకు దిగడం, మత్తులో తామేం చేసునతన్నామో తెలియకుండా ప్రవర్తించడం ఇక్కడ మామూలైపోయింది, పోలీసులు కూడా తాగుబోతులు, గంజాయి సేవించి అల్లర్లు చేస్తున్న వారిపట్ల చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ మధ్యనే ఫిలింనగర్ పోలీసు స్టేషన్ పరిధిలో పని ముగించుకుని ఇంటికి వెళుతున్న ఓ మేస్త్రిని మద్యం సేవించిన కొందరు యువకులు బెదిరించి నిర్జన ప్రదేశంలోకి తీసుకువెళ్ళి ఏకంగా దారిదోపిడీ చేశారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు...
ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంఘటనలు స్థానిక పోలీసుల నిర్లక్ష్యానికి పరాకాష్టగా నిలుస్తాయి. బ్లూకోర్ట్స్,రక్షక్, సెక్టార్‌ల వారీగా పోలీసులు, నైట్ డ్యూటీకి ప్రత్యేక టీంలు ఇలా ఎంతో మంది పోలీసులు గస్తీ తిరుగుతున్నా ఆకతాయిలను వీరేం చేయలేకపోతున్నారని వెంకటగిరికి చెందిన పలువురు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందిరానగర్ చౌరస్తాలో చీకటిపడిందంటే చాలు ప్రధాన రహదారిలోలే మద్యం సేవిస్తూ తాగుబోతులు హడావుడి చేస్తూ ఉంటారు. ఇక్కడ సమయపాలన లేకుండా మద్యం బ్లాక్‌లో దొరకడమే ఇందుకు కారణమని స్థానికులు చెబుతున్నారు. ఇక్కడ మద్యం వ్యాపారులు స్థానిక పోలీసులతో లాలూచీ వ్యవహారం నడుపుతూ వేళా పాళా లేకుండా మద్యం అమ్మకాలు సాగిసునతండడంతో అర్ధరాత్రి కూడా ఇక్కడ తాగుబోతుల హడావుడి కనబడుతున్నది. నగర పోలీసు ఉన్నతాధికారులు ఆయా ప్రాంతాలలో ముఖ్యంగా జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, మధురానగర్, బోరబండ పోలీసు స్టేషన్‌ల పరిధిలో ఈ ఆగడాలను అరికట్టడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# హైదరాబాద్ వార్త



# బీ కేర్ ఫ్లూ..!



**-గతేడాది నగరంలో అధికంగా ఫ్లూ కేసులు నమోదు**
**-హాట్ స్పాట్లుగా స్కూల్స్, పిల్లల సంరక్షణ కేంద్రాలు**
**-జాగ్రత్తలు తీసుకోవాలంటూ సూచిస్తున్న వైద్యులు**
**-కారణాలు, సంరక్షణపై అవగాహన తప్పనిసరి**
**-చిన్నారుల్లో అధికంగా ఇన్‌ఫ్లూయేంజా వైరస్‌ల తాకిడి**

**హైదరాబాద్, అక్టోబరు 15 ప్రభాతవార్త**
రోగాలు పంజా విసురుతున్నాయి. జలుబు, దగ్గుతో మొదలై వైరల్ ఫీవర్లు అస్వస్థతకు గురిచేస్తున్నాయి. ఈ సీజన్‌లో ముఖ్యంగా చిన్నారులు అధికంగా అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటారు. ఇన్‌ఫ్లూయెంజా వంటి వైరస్‌ల ప్రభావం ఈ సీజన్‌లోనే అధికంగా ఉంటుంది. భారీ వర్షాలతో పాటు ముసుర్లకు నిరంతరం తడి బట్టలు, గాలిలో దుర్వాసన, ఉష్ణోగ్రతల్లో హెచ్చుతగ్గులు, అధిక తేమ, వైరల్‌లోడ్ వేగంగా పెరగడం తదితర కారణాలు ఫ్లూ వైరస్ వ్యాప్తికి ఈ సీజన్ అత్యంత అనుకూలంగా ఉంటుంది. ముఖ్యంగా ఈ సీజన్‌లో పిల్లల్లో మార్పులకు కారణాలు తెలుసుకోవడం, ఇన్‌ఫ్లూయెంజా వైరస్‌ల వ్యాప్తిని నివారించడంపై దృష్టి పెట్టడం చాలా ముఖ్యమని వైద్యులు సూచిస్తున్నారు. ఫ్లూ సోకడంతో చిన్నారుల రోగనిరోధక శక్తి తగ్గిపోతుంది. దీంతో త్వరగా అనారోగ్యానికి గురవుతారు. ఈ తరుణంలో పాఠశాలలు, పిల్లల సంరక్షణ కేంద్రాలు ఫ్లూ వైరస్ వ్యాప్తికి హాట్‌స్పాట్‌లు మారుతుంటాయి. ఈ ప్రదేశాల్లోనే పిల్లలు ఇతరులతో సన్నిహితంగా ఎక్కువ సమయం గడుపుతారు.
సాధారణంగా జ్వరం, జలుబు, దగ్గు, కండరాల నొప్పి, దద్దుర్లు, కళ్ళు ఎరుపు రంగులోకి మారడం, నీళ్ల విరేచనాలు, వాంతులు తదితర సమస్యలు ఫ్లూ లక్షణాలుగా పరిగణిస్తారు. ముఖ్యంగా అప్పటికే గుండె జబ్బులు లేదా ఉబ్బసం వంటి ఇతర దీర్ఘకాలిక అనారోగ్యాలు ఉన్న శిశువులకు తీవ్రమైన అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు.

**తక్షణమే సంరక్షణ..**

ఫ్లూ నివారించడానికి అత్యంత శ్రేయస్కరమైన పద్దతి టీకాలు వేయడం. ప్రతి సీజన్‌లో ఫ్లూ వ్యాక్సిన్ సదరు వైరస్‌కు చెందిన జాతులను నిర్మూలించడానికి అవసరమైన రక్షణ వ్యవస్థను వృద్ధి చేస్తుంది. ఇది పిల్లల్లో వ్యాధి సంక్రమణను తగ్గించడానికి పోరాడుతుంది. అంతేకాకుండా ఇన్ఫెక్షన్ సంక్రమణను తగ్గిస్తుంది.
-ఆర్నెళ్లు, అంతకంటే ఎక్కువ వయసు ఉన్న పిల్లలకు కనీసం ఐదేళ్ల వయసు వచ్చే వరకు ప్రతి సంవత్సరం ఫ్లూకి నివారణగా టీకాలు తప్పనిసరిగా వేయాలి. దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతున్న పెద్ద పిల్లలు కూడా తీవ్రమైన ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ పొందడానికి ప్రతి సంవత్సరం టీకా తీసుకోవాలి.
- వైరస్ వ్యాప్తిని అరికట్టడంలో ప్లిలలకు మంచి పరిశుభ్రత అలవాట్లను నేర్పించడం ప్రాథమిక నియమం. ఈ అలవాట్లలో భాగంగా సబ్బు, నీటితో తరచూ చేతులు కడుక్కోవడం. హ్యాండ్ శానిటైజర్ ఉపయోగించేలా చూసుకోవాలి. దగ్గినా లేదా తుమ్మినా టిష్యూలు, మోచేతులతో వారి నోరు, ముక్కును కప్పుకోవాలి.
బయటకు వెళ్లాల్సి వస్తే మాస్క్ ధరించడం, ఫ్లూతో బాధపడుతుంటే ఇంట్లో ఒంటరిగా ఉంచడం మంచిది. ఫ్లూలు సోకకుండా ఉంచడంలో ఆరోగ్యకరమైన జీవనశైలి కీలక పాత్ర పోషిస్తుంది. పిల్లలకు పండ్లు, కూరగాయలు అధికంగా ఉండే సమతుల్య ఆహారాన్ని అందించాలి. రోగనిరోధక వ్యవస్థలను బలోపేతం చేసేందుకు తగినంత నిద్రపోయేలా జాగ్రత్తలు తీసుకోవాలి. సీజన్ ముగిసే వరకు వెచ్చని పానీయాలు సేవిస్తుండాలి. ముఖ్యంగా ఫ్లూతో బాధపడుతున్నవారు సమూహాలకు దూరంగా ఉండాలి.

**ఫ్లూ సోకినట్లయితే..**

అత్యవసర పరిస్థితుల్లో.. జ్వరం, శరీర నొప్పులు తదితర లక్షణాలుంటే పిల్లల వైద్యుడు సూచించిన మెడిసిన్ ఉపయోగించి ఇంటోన్లనే తగ్గించుకోవచ్చు. అయితే పిల్లలకు ఎంత మోతాదులో అందించాలనేది వైద్యుల మార్గదర్శకాలను పాటించాలి. పిల్లలు ఫ్లూతో బాధపడుతున్న సమయంలో.. వైద్యులు సూచించిన విధంగా యాంటీ వైరల్ డ్రగ్స్ తీసుకుంటే అనారోగ్యం తీవ్రత, దాని వ్యవధి తగ్గుతుంది. వ్యాధి లక్షణాలు ప్రారంభమైన మొదటి 48 గంటలలోపు ఈ మందులు తీసుకుంటే ప్రభావవంతంగా పనిచేస్తాయి. సాధారణంగా వీటిని శిశువులకు, తీవ్రమైన లక్షణాలు ఉన్నవారికి లేదా ఆస్తమా వంటి సహ అనారోగ్యాలతో బాధపడుతున్న వారికి సూచిస్తారు. పిల్లలు పుష్కలంగా నీరు తాగడం, ఎక్కువ విశ్రాంతి తీసుకుంటే త్వరగా కోలుకుంటారు. ఒక సాధారణ ఫ్లూ నివారించగలగడమే డీ హైడ్రేషన్. దీన్ని నివారించడంలో గోరువెచ్చని నీరు, ఎలక్ట్రోలైట్ సాల్యూషన్స్ వంటి పానియాలు సహాయపడతాయి. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, ఛాతి నొప్పి, నిరంతరంగా అధిక జ్వరం ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి. కొంతమంది పిల్లల్లో బీపీలో హెచ్చుతగ్గులు, సెన్సోరియం మారిపోవడం, మూర్ఛ రావడం వంటి తీవ్రమైన లక్షణాలు సైతం కనిపిస్తాయి.
డాక్టర్ రంగయ్య, పిల్లల వైద్యనిపుణులు, నియోబిబి చిల్డ్రన్ హాస్పిటల్

## కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు బేగంపేట విమానాశ్రయంలో ఘన స్వాగతం



బేగంపేట విమానాశ్రయంలో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు స్వాగతం పలుకుతున్న కేంద్రమంత్రులు బండి,కిషన్‌రెడ్డిలు.

**బేగంపేట అక్టోబరు 15,ప్రభాతవార్త**
వికారాబాద్ జిల్లా పూడూరు మండలం దామగుండం లో నేవీ రాడార్ ప్రాజెక్టు పనులకు ప్రారంభోత్సవానికి హాజరైన కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కు మంగళవారం ఉదయం బేగంపేట విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది.భారత వాయుసేనకు చెందిన ప్రత్యేక విమానంలో ఉదయం గం 11.35లకు రాజ్‌నాథ్ సింగ్ బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. బేగంపేట విమానాశ్రయంలో రాజ్‌నాథ్ సింగ్ కు కేంద్ర మంత్రులు గంగాపురం కిషన్ రెడ్డి,బండి సంజయ్‌కుమార్,ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి తదితరులు స్వాగతం పలికారు.దామగుండం వెళ్లేందుకు విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి,మంత్రి కొండా సురేఖ ,ప్రభుత్వ విప్ పట్నం మహేందర్‌రెడ్డి,తదితరులు విమానాశ్రయలాంజ్‌లో రాజ్‌నాథ్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. బేగంపేట విమానాశ్రయం నుంచి హెలికాప్టర్‌లో దామగుండం వెళ్లాల్సిన కేంద్రమంత్రి వాతావరణం అనుకూలించకపోవడంతో కేంద్రమంత్రులు రాజ్‌నాథ్‌సింగ్,కిషన్ రెడ్డి,బండి సంజయ్ కుమార్‌లతో కల్సి రోడ్డు మార్గంలో బయలు దేరి వెళ్లారు.అయితే తిరుగు ప్రయాణంలో రాజ్‌నాథ్ సింగ్ దామగుండం నుంచి హెలికాప్టర్‌లో గం 4.01లకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకుని గం 4.18నిలకు ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలు దేరి వెళ్లారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,మరొక హెలికాప్టర్‌లో దామగుండం నుంచి సాయంత్రం గం 4.22లకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి జూబ్లీహిల్స్‌లోని నివాసానికి వెళ్లిపోయారు.

## సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే విద్యతోనే సాధ్యం : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**-భారతసేవాశ్రమం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ**

**హైదరాబాద్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**
సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే అది విద్యతోనే సాధ్యమవుతుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం భారతసేవాశ్రమం ఆధ్వర్యంలో స్వామీజీలు మునీశ్వరానంద, వెంకటేశ్వరానందలతో కలసి ఆయన అంబర్‌పేట నియోజకవర్గం, పటేల్‌నగర్‌లోని సీపీఎల్ ప్రభు త్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా భారసేవాశ్రమ స్వామీజీలు విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయటం అభినందనీయమని కొనియాడారు. ఈ పోటీ ప్రపంచంలో విద్య ముఖ్యమని, విద్య ఉంటేనే ఈ పోటీ ప్రపంచంలో నెగ్గగలమని, విద్యార్థులందరూ ప్రధాన భాషలపై పట్టు సాధించి, ప్రపంచంతో పోటీ పడాలని సూచించారు. పేద బిడ్డ నుండి ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా పిల్లల వరకు అందరికీ అవసరమైనది చదువు మాత్రమేనని, విద్యార్థులం దరూ కష్టపడి చదివాలని అన్నారు. నేటి బాలలం తా దేశానికి, సమాజానికి సేవచేసే పౌరులుగా ఎదిగి, తల్లి తండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠ శాలలో ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకు రావాలని, ఏ సమస్యలు ఉన్నా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, పాఠశా ల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



భారతసేవాశ్రమం ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ చేస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

## మధ్యవర్తి కిడ్నాప్ చేసిన వ్యక్తుల అరెస్ట్



**చార్మినార్,అక్టోబరు 15 ప్రభాతవార్త :**
హైదరాబాద్ పాతబస్తీలో ముప్పై వేల రూపాయలు అప్పు తీసుకున్న వ్యక్తి తిరిగి అప్పు చెల్లించక పోవటంతో డబ్బులు కోసం మధ్య వర్తిత్వం వహించిన వ్యక్తిని ఆరుగురు వ్యక్తులు కిడ్నాప్ చేసిన సంఘటన ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.కిడ్నాప్ చేసిన ఆరుగురు వ్యక్తులను పోలీసులు మంగళవారం అరెస్ట్ చేసి రిమండ్‌కు తరలించారు.ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఫలక్‌నుమా ఏసిపి ఎంఎ జావిద్,ఫలక్‌నుమా సిఐ కె.ఆదిరెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు.పాతబస్తీ బిబికాషష్మా ప్రాంతానికి చెందిన అహ్మద్ అలీ,యాకుత్‌పురకు చెందిన మహ్మద్ హమీద్‌లు స్నేహితులు.కాగా వట్టెపల్లికి చెందిన మహ్మద్ జుబేర్‌కు మహ్మద్ హమీద్ వద్ద అప్పుగా ముప్పై వేల రూపాయలు మహ్మద్ అలీ ఇప్పించాడు.మహ్మద్ జుబేర్ అప్పుగా తీసుకున్న ముప్పై వేల రూపాయలతో ఫ్రిజ్,వాషింగ్ మిషన్ కొనుగోలు చేశాడు.రెండు నెలలు కావస్తున్న ముప్పై వేలు రూపాయలు తిరిగిజుబేర్ మహ్మద్ హమీద్‌కు చెల్లించ లేదు.డబ్బుల విషయంలో మధ్య వర్తిత్వం వహించిన మహ్మద్ అలీని ఈ నెల 13వ తేదీన పాత బస్తీకి చెందిన మహ్మద్ హమీద్ (24),మహ్మద్ సిరాజ్ ఖాన్(42) లు కిడ్నాప్ చేశారంటూ మహ్మద్ అలీ భార్య ఆఫ్రీన్ ఫలక్‌నుమా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ ప్రారంభించారు.కాగా జుబేర్ గుల్బర్గలోని తన అత్తింటి వారి ఇంటికి వెళ్లాడు.జుబేర్ ఇళ్లు చూపించమని మహ్మద్ అలీని మహ్మద్ హమీద్,మహ్మద్ సిరాజ్ ఖాన్‌తో పాటు అంజాద్ ఖాన్ (38),సయ్యద్ ఖాజా షర్ఫుద్దీన్ (24),మహ్మద్ రహీం పాషా (37), మహ్మద్ షేక్ ఆశిఫ్ (25)లు కలిసి వాహనంలో కిడ్నాప్ చేశారు.గుల్బర్గలోని సుల్తాన్‌పురలో పోలీసులు వాహనం తనిఖీలు చేస్తుండగా వాహనంలో మహ్మద్ అలీని కిడ్నాప్ చేసిన ఆరుగురు నింధితులను పోలీసులు పట్టుబడ్డారు.ఫలక్‌నుమా ఎస్ఐ మహేష్ ఆధ్వర్యంలో ఫలక్‌నుమా పోలీసులు సుల్తాన్‌పూర్ వెళ్లి నింధితులను పాత బస్తీకి తీసుకు వచ్చారు.మహ్మద్ అలీని కిడ్నాప్ చేసిన ఆరుగురు నింధితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ కేసును ఫలక్‌నుమా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## లైక్‌ల కోసం బైక్‌లపై యువకులు స్టంట్స్

**-భయాందోళనకు గురైన వాహనదారులు**



**అత్తాపూర్ అక్టోబరు15, ప్రభాతవార్త :**
రాజేంద్రనగర్‌లో ఈ మధ్యకాలంలో కొంత మంది యువత రోడ్లపై బైకులతో స్టంట్స్ చేస్తూ రెచ్చిపోతూ..ఇతర వాహనదారులను భయాందోళనకు గురిచేస్తున్నారు.సోషల్ మీడియాలో లైకులు, ఫాలోవర్లను పెంచుకునేందుకు కొంత మంది యువత భయకరమైన స్టంట్స్ చేస్తూ రీల్స్ చేస్తున్నారు. సోమవారం రాత్రి రాజేంద్రనగర్ సర్కిల్ లోని అత్తాపూర్ పిల్లర్ నెం 210 దగ్గర ఓ యువకుడు స్కూటిపై స్టంట్స్ చేస్తుదుగా మరికొందరు యువకులు వీడియో తీశారు.దింతో అదే దారిలో వెళ్తున్న కొందరూ వాహనాదారులు యువకుల స్టంట్స్ పై మండిపడుతూ వీడియోలు తీసి పలువురికి షేర్ చేశారు. ముందలా టైర్ పైకి లేపి రెండు కిలోమీటర్ల మేర ప్రమాదాకరమైన స్టంట్స్ చేస్తూ యువకులు హంగామా సృష్టించారని పలువురు వాహనా దారులు వాపోయారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసు కోవాలని వాహనదారులు పోలీసులను విజ్ఞప్తి చేస్తున్నారు.

## మెట్రోలో నగదు, బంగారు నగలు మాయం

**పంజగుట్ట, అక్టోబర్ 15 (ప్రభాతవార్త):**
మెట్రో రైల్‌లో ఎక్కిన మహిళ బ్యాగ్‌లోనుంచి నగదు, బంగారం మాయం చేసిన సంఘటన జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్ పరిధిలో జరగిందు. వివరాల ప్రకారం హనుమకొండలోని నక్కలగుట్ట ప్రాంతానికి చెందిన శోభలత అనే వృద్ధురాలు ఈనెల 10వ తేదీన కంటి పరిక్షల కోసం బంజారాహిల్స్‌లోని ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రికి తనసోదరితో కలసి వచ్చింది.చికిత్స పూర్తయిన తర్వాత స్వంత గ్రామానికి వెళ్ళే క్రమంలో జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 5లోని మెట్రో స్టేషన్ వద్దకు వచ్చి ట్రైన్ ఎక్కింది.సమీపంలోని మెట్రో స్టేషన్‌లో దిగి అక్కడ నుండి బస్సులో హన్మకొండకు వెళ్ళిపోయింది. ఇంటికి వెళ్ళిన తర్వాత తన బ్యాగును చూసుకోగా 12 వేల నగదుతో పాటు ఐదు గ్రాముల బంగారు నగలు కనిపించలేదు. తాను ట్రైన్ ఎక్కేటపుడు స్కాన్ చేశారని, దానిలో నగదు ఉన్న విషయాన్ని గుర్తించి సిబ్బంది ఈ విషయాన్ని దొంగలకు చెప్పి ఉంటారని అనుమానం వ్యక్తం చే స్తూ బాధితురాలు హన్మకొండ నుంచి వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# మానవత్వంతో కూడుకున్నదే వైద్య వృత్తి



భవన నిర్మాణం కోసం శంకుస్థాపన చేస్తున్న మంత్రులు దామోదర రాజ నర్సింహ్మా, పొన్నం ప్రభాకర్‌లు

**-ఏ పదవిలో ఉన్నా అవసరంతో వైద్యుడిని కలవాల్సిందే**
**-గాంధీ ఆస్పత్రి భవన నిర్మాణ శంకుస్థాపన**
**-కార్యక్రమంలో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ్మా**

**సికింద్రాబాద్, అక్టోబర్ 15 ప్రభాతవార్తః**
మానవత్వంతో కూడిన గొప్ప వృత్తి వైద్య వృత్తి అని, ఎంతపెద్ద ప్రజా ప్రతినిధి అయినా, సామాన్యుడు అయినా ఎదో సందర్భంలో వైద్యుల అవసరం ఉంటుందని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ్మ అన్నారు. జూడాలు అడిగిన వెంటనే వారి అవసరాన్ని గుర్తించి రెండు రోజుల్లో హాస్టల్ బిల్డింగ్‌ల నిర్మాణానికి నిధులు కేటాయించామని చెప్పారు. గాంధీ ఆస్పత్రిలో రూ. 79.5కోట్లతో బాయ్స్, గర్ల్స్ హాస్టల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలైనంత దొందరగా హాస్టల్స్ మెడికోలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. అన్ని వసతులను కల్పిస్తామని చెప్పారు. జూడాల సమస్యల పరిష్కారం కోసం రెండు రోజుల్లో రూ. 200 కోట్ల కేటాయింపు జరిగిందన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారం ఎంతో ఉందన్నారు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఐవిఎఫ్ సెంటర్‌ను గాంధీలో ఏర్పాటు చేశామన్నారు. పేదల మహిళలకు తల్లి క ఆవాలనే ఆకాంక్ష నెరవేరాల్సిన అవసరం ఉందన్నారు. మరికొన్ని రోజుల్లో పేట్ల బూర్జు మెటర్నల్ అసుపత్రితో పాటు వరంగల్, నిజామాబాద్ లలో కూడా ఐవిఎఫ్ కేంద్రాల ఏర్పాటు చేస్తామన్నారు. గత ఏడు నెలల కాలంలోనే 8 మెడికల్ కాలేజీలు తెచ్చినట్లు తెలిపారు. క్యాన్సర్, గుండే, బీపీ లాంటి జబ్బులు పెరిగిపోతున్నాయని అన్నారు. రాష్ట్రంలో 6 కేంద్రాలు, దాదాపు 73 ట్రామ కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయిచినట్లు తెలిపారు. ఉస్మానియా ఆస్పత్రిని గోషా మహల్‌లో సుమారు 32 ఎకరాల స్థలంలో రూ. 2వేల కోట్లతో నిర్మించేందుకు త్వరలోనే శంకుస్థాపన చేస్తామన్నారు. అనంతరం బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా, వైద్యంకు అత్యంత ప్రాధాన్యనిస్తుందని తెలిపారు. హాస్టల్ భవనాలు లేక చాలాకాలంగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఐవీఎఫ్‌ను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకువచ్చి గాంధీలో గాంధీలో ఐవిఎఫ్ ప్రారంభించినట్లు తెలిపారు. ఐఎఎస్, ఐపీఎస్, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స తీసుకొనే విధంగా తీర్చిదిద్దాలన్నారు. మంత్రులు, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యదవ్‌లు ఆస్పత్రిలో తిరుగుతూ పరిశీలించారు.ఆస్పత్రి సూపరింటెండెంట్ రాజకుమారి ఇతర వైద్యులు పాల్గొన్నారు.

## పద్యనాటకాలు తెలుగు భాషా సంపద



రంగస్థల కళాకారులను సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, అక్టోబరు 15 ప్రభాతవార్త:** పద్య, పౌరాణిక, నాటక, సాహిత్యం తెలుగు భాషా సంపద అని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఎం.కె.రాము అన్నారు. ఈ సంపదను పరిరక్షించుకుని ముందు తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు సమాజంపై ఉందన్నారు. చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళావేంకట దీక్షితులు కళావేదికపై గానసభ సౌజన్యంతో ఆరాధన సాంస్కృతిక సంస్థ అధినేత లోకం కృష్ణయ్య నిర్వహణలో ఐదు రోజుల పాటు జరిగే పద్యనాటకోత్సవాల వైభవంగా ప్రారంభమయ్యాయి. తిరుపతి వెంకటకవులు రచించిన 'పాండవోద్యోగ విజయాలు-పౌరాణిక పద్యనాటకం'లోని ద్వారక దృశ్య మయసభ' ప్రదర్శన జరిగింది. దుర్యోధనుని భంగపాటు దృశ్యాల ప్రదర్శన జరిగింది. దుర్యోధనునిగా సత్యాచారి రసవత్తరంగా నటించగా, కృష్ణుడిగా బాబూరాజు పద్యపఠనంతో ప్రేక్షక ప్రశంస అందుకున్నారు. అర్జుననిగా నారాయణస్వామి దృశ్యం రక్తికటించారు. అనంతరం సభాకార్యక్రమంలో డాక్టర్ ఎం.కె.రాము పాల్గొని బాబురావు, సత్యాచారి, నారాయణస్వామిలను సత్కరించి ప్రసంగించారు. తిరుపతి వెంకటకవులు పద్యాలు గ్రామీణ ప్రాంతాల రైతుల నోట కూడా నాటికాలంలో వినవచ్చేవన్నారు. యువకళావాహిని అధినేత లంకా లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కళాపోషకులు వీరభోగ వసంతరాయలు, ఉమర్‌ఖాన్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీనగర్ డివిజన్‌లో వాటర్‌బోర్డు, సీవరేజ్ సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు



వాటర్‌బోర్డు ఎండి అశోక్‌రెడ్డికి వినతిపత్రాన్ని ఇస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్

**చిక్కడపల్లి, అక్టోబరు 15 ప్రభాతవార్త:** గాంధీనగర్ డివిజన్‌లో వాటర్‌బోర్డుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ అశోక్‌రెడ్డి అన్నారు. మంగవారం గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్‌తో కలిసి డివిజన్‌లో సమస్యలపై వినతిపత్రాన్ని సమర్పించారు. గత నాలుగు నెలలుగా చిక్కడపల్లితో పాటు పలు బస్తీల్లో కలుషిత నీటిసరఫరా వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇదివరకే ఫిర్యాదులు కూడా చేయడం జరిగిందని, ఇంతవరకు చర్యలు లేవని అన్నారు. రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ స్పందించి అధికారులకు సూచనలు కూడా చేశారని ఎండి దృష్టికి తీసుకువచ్చారు. పెండింగ్‌లో ఉన్న నూతన మంచినీటి పైప్‌లైన్‌తో పాటు డ్రైనేజీ పైప్‌లైన్ సమస్యలను పరిష్కరించాలని, నిధులు కూడా మంజూరు చేసి అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. వెంటనే స్పందించిన అశోక్‌రెడ్డిసమస్యల పరిష్కరించడంతో పాటు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌కు ఘన సన్మానం

- సమగ్ర కుల గణన పట్ల కల్లుగీతా సంఘాల సమన్వయ కమిటీ హర్షం



టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను సన్మానిస్తున్న తెలంగాణ గౌడ సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాల్‌రాజ్‌గౌడ్, వెంకన్నగౌడ్‌లు.

**హైదరాబాద్ అక్టోబర్ 15 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సమగ్ర కుల గణన చేపడుతున్నందుకు హర్షిస్తూ మంగళవారం తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజుగౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కుల గణనలో మహేష్ కుమార్‌గౌడ్ చురుకైన పాత్ర పోషిస్తున్నారని అందుకు తమ సమన్వ కమిటీ తరపున అభినందలు తెలుపుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ కులగణన నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్న ప్రభాకర్, మధుయాస్కీగౌడ్, వి.హనుమంత్‌రావ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. మహేష్ కుమార్ గౌడ్‌ను సన్మానించిన వారిలో గౌడ ఐక్య సాధన సమితి అధ్యక్షులు అంబాల నారాయణగౌడ్, బిసి ఫెడరేషన్ అధ్యక్షులు దుర్గయ్యగౌడ్, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి బండి సుధాకర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## కల్లు డిపో టిసిఎస్ ఎన్నికలు..



నియామక పత్రాలను అందజేస్తున్న ఎన్నికల అధికారి రఫీ యుద్దీన్

**పేట్ బషీరాబాద్, అక్టోబర్ 15, ప్రభాతవార్త** సుభాష్‌నగర్ కల్లు డిపో టిసిఎస్ ఎన్నికలు మంగళవారం జరిగాయి. సీనియర్ ఇన్స్‌పెక్టర్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఎన్నికల అధికారి రఫీ యుద్దీన్, ఎక్సైజ్ అధికారుల నేతృత్వంలో గౌడ సంఘం సభ్యుల సమక్షంలో ఎన్నికలు జరగగా, పలువురిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అంతటి శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా కె.రాజేష్‌గౌడ్, డైరెక్టర్లుగా నరసింహగౌడ్, నాగభూషణంగౌడ్, పద్మలను ఎన్నుకున్నారు. ఎన్నికైన వారికి ఎన్నికల అధికారి రఫీ యుద్దీన్ గౌడ సంఘం సభ్యుల సమక్షంలో నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ అంతటి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గౌడ సంఘం సభ్యుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతానని తెలిపారు.

## కరెంటు కష్టాలు లేకుండా పని చేస్తా : డిఇ రమేష్‌చంద్ర

**నార్సింగి, అక్టోబర్ 15 ప్రభాతవార్త :** కరెంటు కష్టాలు లేకుండా, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఇబ్రహీంబాగ్ డివిజన్ డిఇ రమేష్‌చంద్ర పేర్కొన్నారు. ఇన్నాళ్లు ఇక్కడ పని చేసిన డిఇ శివశంకర్ రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ డిఇ(టెక్నికల్)గా బదిలీ అయ్యారు. మంగళవారం రమేష్‌చంద్ర తన కార్యాలయంలో డిఇగా బాధ్యతలు తీసుకున్నారు. ఎడిఇ అంబేద్కర్, ఏఇ ప్రదీప్ కుమార్‌లతో పాటు సిబ్బంది షాలువాతో సత్కరించి, పుష్పగుచ్చాలిచ్చి స్వాగతం పలికారు. డివిజన్ పరిధిలో పని చేస్తున్న అధికారులు, సిబ్బంది అందరితో సమావేశమై పరిచయం చేసుకున్నారు. డివిజన్ పరిధిలో ఎక్కడెక్కడ కరెంటు సమస్యలున్నాయి? ఎలాంటి సమస్యలున్నాయి? వాటిని అధిగమించాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటీ? సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు వంటి అన్ని అంశాలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మనకు అప్పగించిన పనిని ఇష్టంగా, సమన్వయంతో చేసి మంచి పేరు తెచ్చుకుందామని సిబ్బందికి సూచించారు. పని విషయంలో అధికారులు, సిబ్బంది అంతా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నాణ్యమైన కరెంటును సరఫరా చేసే విషయంలో, ప్రజల ఇబ్బందులను వేగంగా పరిష్కరించే విషయంలో రాజీ పడవద్దని తెలిపారు. ఏ సమయంలో కరెంటు సమస్య వచ్చినా నిమిషాల వ్యవధిలోనే పరిష్కరించి, విద్యుత్ వినియోగదారుల మద్దతు పొందుదామని స్పష్టం చేశారు. మెరుగైన సేవలు అందించేందుకు సర్వశక్తులు ఒడ్డుదామని, ఇటు ప్రజలు, అటు పై అధికారుల మెప్పు పొందుదామని నూతనంగా బాధ్యతలు తీసుకున్న డిఇ రమేష్‌చంద్ర ఉద్యోగులకు దిశానిర్దేశం చేశారు. డిఇని సన్మానించిన వారిలో ఎఇలు నరేందర్, జాని మొహినుద్దీన్, దుర్గాప్రసాద్, సంతోష్ విద్యుత్ ఉద్యోగుల సంఘం నేత భాస్కర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.



ఇబ్రహీంబాగ్ నూతన డిఇ రమేష్‌చంద్రకు పుష్పగుచ్ఛాలిచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్న విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది.

## ఖులి ఖుతుబ్‌షా నగరాభివృద్ధి సంస్థ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి




సమావేశంలో మాట్లాడుతున్న సయ్యద్ షామ్‌సుద్దీన్ ఖాద్రి, సంజీవ్ థోటి, మహ్మద్ వధమ్, ఆర్.సిద్ధప్ప తదితర నాయకులు

**నాంపల్లి, అక్టోబరు 15 ప్రభాతవార్త :** ఖులీ ఖుతుబ్‌షా నగరాభివృద్ధి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల హక్కులను కాపాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఖులీ ఖుతుబ్‌షా అర్బన్ డెవపల్‌మెంట్ అథారిటీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న సంఘం అధ్యక్షుడు సయ్యద్ షామ్‌సుద్దీన్ ఖాద్రి వర్కింగ్ ప్రెసిడెంట్ సంజీవ్ థోటి, ప్రధాన కార్యదర్శి మహ్మద్ వధమ్, ఉపాధ్యక్షుడు ఆర్.సిద్ధప్ప తదితర నాయకులతో కలిసి మాట్లాడుతూ ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా సంస్థ ఉద్యోగులకు గత మూడు నెలల నుండి జీతభత్యాలు లేవని, పై అధికారులకు తెలిపినా నిమ్మకునీరెత్తినట్లు ఏమాత్రం స్పందన లేదని, ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని తక్షణమే జీతభత్యాలు విడుదల చేయాలని కోరారు. అలాగే సంస్థలో ఇతర డిపార్టుమెంట్ల నుండి చాలాకాలం (10 సంవత్సరాలుకుపైగా) వచ్చి విధులు నిర్వహిస్తున్న అధికారులు తమపై పెత్తనం చేస్తూ అనవసరపు అధికారాలు చలాయిస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రభుత్వం డిప్యుటేషన్‌పై వచ్చిన ఆయా అధికారులను వెంటనే బదలీ చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాక కొంతమంది ఎన్ఎంఆర్‌ల ఉద్యోగులు టైమ్‌స్కేల్‌కు అర్హతవున్నా ఇప్పటివరకు చొరవచూపక కాలయాపన చేస్తున్నారని; సంస్థ శాశ్వత ఉద్యోగులు, టైమ్‌స్కేల్ ఎన్ఎంఆర్‌ల ఉద్యోగుల కాలపరిమితి (రోస్టర్ సిస్టమ్) రిజర్వేషన్ దామాషా పద్ధతిని అవలంభించడం లేదని, ప్రభుత్వ జీఓ నంబరు 212 ప్రకారం ఎన్ఎంఆర్‌ల ఉద్యోగ క్రమబద్ధీకరణచేసి అసలు హక్కుకలిగిన వారిని ఉద్యోగ క్రమబద్ధీకరణ చేయలేదని, కాలపరిమితి ఎక్కువున్న ఉద్యోగులను విడిచిపెట్టి తక్కువ కాలపరిమితున్న ఎన్ఎంఆర్‌లను క్రమబద్ధీకరణ చేశారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తమ సమస్యలపై వెంటనే స్పందించి న్యాయం చేయాలని వారు కోరారు.

## తెలుగు భాష మాట్లాడే క్రైస్తవులంతా సమాజాభ్యుదయానికి కృషి చేయాలి

-తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గోనె సాల్మన్‌రాజ్

**చిక్కడపల్లి, అక్టోబరు 15 ప్రభాతవార్త:** ప్రపంచంలోని వివిధ దేశాల్లో స్థిరపడ్డ తెలుగు భాష మాట్లాడే క్రైస్తవులంతా ఐక్యంగా ఉంటూ సమాజాభ్యుదయానికి తోడ్పాటును అందించాల్సిన అవసరం ఉందని తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గోనె సాల్మన్‌రాజ్ పిలుపునిచ్చారు. ఇదే అంశంపై ఇటీవల థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో జరిగిన గ్లోబల్ తెలుగు క్రిస్టియన్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ తెలుగు క్రిస్టియన్ సమిట్' కార్యక్రమంలో ప్రస్తావించడం జరిగిందన్నారు. మంగళవారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని సంఘం కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. ప్రపంచంలో ఎక్కడ తెలుగు క్రిస్టియన్ సామాజిక వర్గానికి చెందినవారున్నా వారంతా ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి చెందుతూ, సొంత ప్రాంతాన్ని విస్మరించకుండా సహకరిస్తూ ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. అంతేకాకుండా ఆయాదేశాల్లో ఎటువంటి సమస్యలున్నా క్రైస్తవ సంఘాలకు సమాచారం అందిస్తే వెంటనే స్పందించి ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తమవంతు కృషిచేస్తామన్నారు. ఈ సందర్భంగా మెట్రోపాలిటన్ బిలీవర్స్ ఈస్టర్న్ చర్చ్ అధినేతగా బాధ్యతలను స్వీకరించిన హెచ్.హెచ్.మోరన్ మోర్ శామ్యూల్ థియోఫిలిస్‌ను కలుసుకోవడం సంతోషంగా ఉందని సాల్మన్‌రాజ్ అన్నారు. భారతదేశం నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళ నాడు రాష్ట్రాల నుంచి క్రైస్తవ ప్రతినిధులతో పాటు బిషప్‌లు, ముఖ్య నాయకులు బ్యాంకాక్‌లో జరిగిన సమిట్‌లో పాల్గొన్నారన్నారు.



తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గోనె సాల్మన్‌రాజ్‌ను సత్కరించిన దృశ్యం

## ఆర్టీసిలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు : మంత్రి పొన్నం



రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న టిజెఎంయు ప్రధాన కార్యదర్శి హనుమంతు మూదిరాజ్

**చిక్కడపల్లి, అక్టోబరు 15 ప్రభాతవార్త:** ఆర్టీసిలో గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని టిఎస్ఆర్‌టిసి తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి హనుమంతు మూదిరాజ్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విజ్ఞప్తి చేశారు. ఇందులో ప్రధానంగా 2013కు సంబంధించి బాండ్ డబ్బులకు సంబంధించి కొంత మందికి ఇంకా చెల్లించాల్సి ఉందని, వెంటనే చెల్లించి అందరికి న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వంలో ఆర్టీసిని విలీనం చేసే ప్రక్రియ ఇంకా జాప్యం జరుగుతోందని, ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, తక్షణమే విలీన ప్రక్రియను పూర్తిచేసి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. అదే విధంగా యూనియన్‌ల పునరుద్ధరణ కీలకంగా మారిందని, గత ప్రభుత్వం యూనియన్‌లను రద్దు చేసి నిరంకుశంగా ప్రవర్తించిందని, కార్మికులకు, యాజమాన్యానికి మధ్యలో వారధిగా ఉండే యూనియన్‌లు లేకపోవడం వల్ల కార్మికులు తమ వ్యక్తిగత సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఇబ్బంది పడుతున్నారని, యూనియన్‌లను వెంటనే పునరుద్ధరించాల్సిందిగా కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## అణు పరీక్షల్లో అవనిలోనే భారతదేశంను అగ్రగామిగా నిలిపిన శాస్త్రవేత్త కలాం : టింకూరెడ్డి




బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్షాకోట్‌లో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నేతలు.

**నార్సింగి, అక్టోబర్ 15 ప్రభాతార్త :** అణు పరీక్షల్లో అవనిలోనే భారతదేశంను అగ్రగామిగా నిలిపిన శాస్త్రవేత్త అబ్దుల్ కలాం అని హైదర్షాకోట్ కాంగ్రెస్ నాయకుడు టింకూరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ రైతు కుటుంబంలో జన్మించి దేశం మెచ్చే శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా బాధ్యత నిర్వహించి అనేక మందికి ఆదర్శంగా నిలిచారన్నారు. పదవుల వలన చాలా మందికి పేరు వస్తుందని, కానీ కలాం వల్లనే ఆయా పదవులకు మంచి పేరు వచ్చిందన్నారు. కలాం ఎంతో నిరాడంబరంగా, నిజాయితీగా జీవించారన్నారు. కలాం ఎక్కడికెళ్లినా చిరునవ్వుతో ఉంటూ చిన్నారులతో మాట్లాడే వారన్నారు. గొప్పగొప్ప కలలు కనాలని, వాటి సాఫల్యతకు నిరంతరం కష్టపడాలని చెబుతుండే వారన్నారు. భావి కాలమంతా యువతదేనని, యువత నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంతోష్, నర్సింగ్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్‌కలామ్ యువతకు మార్గదర్శకాన్ని నిర్దేశించారు

**చిక్కడపల్లి, అక్టోబరు 15 ప్రభాతవార్త:** అబ్దుల్‌కలామ్ యువతకు మార్గదర్శకాన్ని నిర్దేశించారని శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి అన్నారు. మంగళవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధినేత మురళీమోహన్‌రాజ్ ఆధ్వర్యంలో డాక్టర్ ఏపిజె.అబ్దుల్ కలామ్ జయంతి వేడుకల సందర్భంగా కవిసమ్మేళనం, వివిధ రంగాలకు చెందిన వారికి పురస్కారాలను అందించే కార్యక్రమం జరిగింది. కలామ్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. పురస్కారాలను డాక్టర్ నల్లతీగశ్రీనివాసాచార్యులు, డాక్టర్ నాయకంటి నరసింహశర్మ, గజవెల్లి సత్యనారాయణ, డాక్టర్ ఎన్.విజయశ్రీ, బత్తిన నరసింహులు గౌడ్, వేమూరి అనంతరామకృష్ణ శర్మ, వేమూరి మంజుల, దొరికిన కుమారస్వామి, మాధురిలను సత్కరించారు. కార్యక్రమంలో వివి.మహేశ్వరరావు, ఎస్.రామచంద్రరావు, బి.అరుణజ్యోతి, మురళీమోహన్‌రాజు, ప్రముఖ రచయిత్రి డాక్టర్ రాధాకుసుమ, వై.చంద్రశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



-పురస్కారాలను ప్రదానం చేస్తున్న శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి

## మణికొండలో రోడ్లు, వీధి దీపాల సమస్య పరిష్కరించాలని వినతి

**నార్సింగి, అక్టోబర్ 15 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో అధ్వాన్నంగా తయారైన రోడ్లు, వీధి దీపాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం రాష్ట్ర మున్సిపల్ డైరెక్టర్ అండ్ అడ్మినిస్ట్రేషన్ కమీషనర్ విపి.గౌతమ్‌కు బిఆర్ఎస్ నాయకులు వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మణికొండ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ ఇటీవల వరుసగా కురిసిన వర్షాల కారణంగా మున్సిపల్ పరిధిలోని నెక్‌నాంపూర్, పుప్పాలగూడ, నెమలీనగర్, వెంకటేశ్వరకాలనీ, బాపూహిల్స్ కాలనీ, పంచవటి కాలనీలలో రోడ్లన్నీ ధ్వంసం అయ్యాయని, వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతుందని పేర్కొన్నారు. అలాగే వీధి దీపాల నిర్వాహణ అధ్వాన్నంగా తయారైందని, కొత్తగా అమర్చిన లైట్లు సైతం నాలుగైదు రోజుల్లోనే పాడైపోయి రాత్రులలో అంధకారం అలుముకుంటుందని వివరించారు. నాసిరకం పనుల కారణంగా వేసిన మూన్నాళ్లకే రోడ్లన్నీ పాడైపోతున్నాయన్నారు. మూన్నాళ్లకే పాడైపోయిన ఈ రోడ్లు, వీధి దీపాల పనులపై సమగ్ర విచారణ జరిపించాలని రాష్ట్ర కమీషనర్‌ను కోరామని వివరించారు. మా సమస్యలపై పలుమార్లు స్థానిక మణికొండ మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారానికి నోచుకోవడం లేదని, అందుకే రాష్ట్ర కమీషనర్‌ను కలిసి వివరించామని తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో బిఆర్ఎస్ నాయకులు కుంభగళ్ల ధన్‌రాజ్, అందె లక్ష్మణ్‌రావ్, ఉపేందర్‌రెడ్డి, సంగం శ్రీకాంత్, కందాడ ప్రవీణ్ కుమార్, యాలాల కిరణ్, షేక్ అస్పాక్ అలీ, షేక్ ఆరిఫ్, బిన్ని, కీర్తిలతగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ డైరెక్టర్ గౌతమ్‌కు వినతిపత్రంను అందజేస్తున్న బిఆర్ఎస్ నాయకులు.

## సంగీత ఆస్వాదనం మనోఉల్లాసం



గాయనీ గాయకులను సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, అక్టోబరు 15 ప్రభాతవార్త:** సంగీతాన్ని ఆలపించడం లేదా ఆస్వాధించడం మనోఉల్లాసాన్ని కలిగిస్తుందని ప్రముఖ పాత్రికేయులు, హాస్యావధాని శంకరనారాయణ అన్నారు. డిస్కో, డిజే పాటల హోరు, శారీరక వూగులాల కలిగిస్తే, శాస్త్రీయ, లలిత గీతాలు మానసిక ఆరోగ్యం కోసం దోహదపడుతాయన్నారు. మంగళవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో ప్రముఖ సాంస్కృతిక సంస్థ కళాధరి నిర్వహణలో అలనాటి ఆణిముత్యాలు పేరుతో 'ఘంటసాల, సుశీల, జానకీ, భానుమతి తదితరులు నాటి సినిమాలలో పాడిన పాటలను గాయనీ గాయకులు సిఎస్.రావు, వి.ఎ.లక్ష్మి, కనకదుర్గ, కృష్ణ, ప్రభాకర్, మోహన్,శకుంతల తదితరులు మధురంగా ఆలపించారు. మోహన్‌రావు సీనియర్ సిటిజన్ అయినా కూడా మనస్సు పరిమళించేనేతో పాటు యాభై ఏళ్ళ క్రితం ఘంటసాల పాడిన పాట 'చల్లని వెన్నెలలో' గొంతులో జీర ఏమాత్రం లేకుండా హాయిగా పదారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో సంస్థ పక్షాన శంకరనారాయణతో పాటు ప్రముఖ గాయకుడు వైఆర్.శాస్త్రిలను మోహన్‌రావు సత్కరించి ప్రసంగించారు. శాస్త్రి తనకు సంగీతం నేర్పిన గురువు కాగా శంకరనారాయణ జర్నలిస్ట్‌గా పేరుపొందిన హాస్యావధానం ప్రత్యేకత ప్రక్రియను ప్రచారంలోకి తెచ్చారన్నారు. సినీ జర్నలిస్ట్ ఎస్.వీ.రామారావు సభను నిర్వహించగా మోహన్‌రావును ఆయన అభిమాని రఘు సత్కరించారు.

## దేవాలయాలపై దాడి చేసేది పిచ్చోళ్లుగా పోలీసులు ముద్రవేస్తున్నారు

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



ధ్వంసమైన ముత్యాలమ్మ ఆలయాన్ని సందర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ తదితరులు

**కంటోన్మెంట్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** హిందు దేవాలయాలే లక్ష్యంగా దాడులు చేసే దుండగులపై పిచ్చోళ్లుగా ముద్ర వేయడం పోలీసులకు ఆనవాయితీగా మారిందని కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. పోలీసుల తీరుతో రాష్ట్ర ప్రజలకు పోలీసు వ్యవస్థపైనే నమ్మకం లేకుండా పోతోందని విమర్శించారు. మోండా డివిజన్‌లో ధ్వంసమైన ముత్యాలమ్మ ఆలయాన్ని బండి సంజయ్ సోమవారం రాత్రి సందర్శించారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ జి.మనోహర్‌రెడ్డి, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ ఇతర నేతలతో కలిసి విగ్రహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహాలను ధ్వంసం చేసిన దుండగాఉలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గుడులపై దుండగులు దాడులు చేయడం దుర్మార్గం, దేవి నవరాత్రుల సంధర్భంగా ఘనంగా పూజలు నిర్వహించిన అమ్మవారి ఆలయంపై దాడి సిగ్గుచేటన్నారు. ఈ కార్యాక్రమంలో మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక, రాంగోపాల్‌పేట్ కార్పొరేటర్ చీర సుచిత్ర, కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ జె.రామకృష్ణ, కంటోన్మెంట్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ వంశ తిలక్, బీజేపీ రాష్ట్ర నాయకులు బానుకా మల్లికార్జున్, బిఎన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మకుంట స్థలంపై హైడ్రా కమిషనర్‌తో విహెచ్



హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను సన్మానిస్తున్న మాజీ ఎంపి వి.హనుమంతరావు

**హైదరాబాద్, అక్టోబర్ 15, ప్రభాతవార్త** హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను మాజీ పిసిసి అధ్యక్షుడు, మాజీ ఎంపి వి.హనుమంతరావు మరోసారి కలుసుకున్నారు. అంబర్‌పేట, బతుకమ్మకుంట భూవ్యవహారంపై ఆయనతో చర్చించారు. ఈ సందర్భంగా దసరా వేడుకలను పురస్కరించుకొని రంగనాథ్‌ను శాలువతో ఘనంగా సత్కరించి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## గుర్తు తెలియని మృతదేహం

**సికింద్రాబాద్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** రోడ్డుపక్కన పడిఉన్న గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని చిలకలగూడ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 35 సంవత్సరాల వయస్సు ఉన్న గుర్తు తెలియని వ్యక్తి గాంధీ ఆస్పత్రి ప్రధాన ద్వారం సమీపంలో మృతిచెంది పడి ఉన్నాడు. మృతుడు నీలిరంగు ప్యాంటు, ఎరుపు రంగు టీషర్ట్ ధరించి ఉన్నాడు. సంబంధికులు ఎవరైనా ఉంటే చిలకలగూడ పోలీసులను సంప్రదించాలని కోరారు.

**IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM V METROPOLITAN MAGISTRATE, MEDCHAL-MALKAJGIRI DISTRCT, AT: L.B. NAGAR**
**O.S.No. 667 of 2024**
Between:
**K. Sambasiva Rao & others. ...Plaintiffs**
AND
**The Tahsildar, Uppal and another. ...Defendants**
**All Concerned.**
**...Defendant No.2**
Please take notice that the above Original suit is filed against you and the same is posted to **24-10-2024** for your appearance. You may appear either in person or through an advocate before the said court on the said date, failing which the matter will be decided ex-parte.
(BY HON'BLE COURT ORDER)
**Sd/- M/s V. Ravi Kumar**
**AP 739/1997**
**M. DANANJAYA**
**ADVOCATES**
#9-130, SECOND FLOOR, MBD COMPLEX, HMT NAGAR, NACHARAM, HYDERABAD-76
**Ph. 9440965643.**

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-2, 1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD**
**OA NO 335 OF 2024**
Between:
UNION BANK OF INDIA ...APPLICANTS
AND
M/S MANJUNATH BUILDERS AND DEVELOPERS ....DEFENDANTS
To,
1. (D4). SMT SHAIK DILSHAD
W/o Shaik Nagur Vali, Aged 44 years
Partner : M/s Manjunath Builders & Developers, Flat NO: G-3, SOWMIKA RESIDENCY, KRB Nagar, KPHB, Kukatpally, HYDERABAD
Medchal-Malkajgiri 500072
SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEF PRAYED SHOULD NOT BE GRANTED
Whereas the **OA No. 335 of 2024** was listed before the Hon'ble Presiding Officer on 14-11-2024.
Whereas, this Hon'ble Tribunal is pleased to issue Summons/Notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debof **RS.33,14,532.18 ps**
In accordance with sub-section (4) of Section 19 of the Act, you the defendants are directed as under:
i)To show cause within thirty days of the serve of summons as to why relief prayed for should not be granted.
ii)To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application.
iii)You are restrained from dealing with or disposing of secured assets or such other assets ad properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties.
iv)You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v)You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before the Registrar, on **14-11-2024** at 10:30 A.M. failing which the application shall be heard and decided in your absence.
Given under my hand and the seal of this Tribunal on this 04th day of Oct-2024.
**Registrar**
**Debts Recovery Tribunal-2**
**Hyderabad.**

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II, 1st FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT: HYDERABAD**
**O.A. No. 388 OF 2024**
**Summons under sub-section (4) OF Section19of the ACT, read with subrule (2A) of rule 5 of Debt Recovery Tribunal (Procedure) Rules 1993**
**BETWEEN**
**UNION BANK OF INDIA**
(Erst While Andhra Bank) a Govt. of India undertaking. Constituted under the Banking Companies (Acquisition and Transfer of Undertakings) Act 1980 carrying on banking business all over India having it's Head Office at 239, Vidhan Bhavan Marg, Nariman Point, Mumbai – 400 021. and one of it's branch at D.No.101, Sai Plaza, Mettuguda, Secunderabad - 500017 rep. by it's Branch Manager Ms. E.Shravani. ... **APPLICANT**
**AND**
**M/s. POWERMECH ENTERPRISES**
Registered office at Plot No. 104/1, B.N.Reddy Nagar, Phase -1, Cherlapally, Ranga Reddy District, Hyderabad -500062. Represented by it's Propritrix Mrs. K. Kotaru Kameswari.
And two others ....**DEFENDANTS**
**To,**
**M/s. POWERMECH ENTERPRISES**
Registered office at Plot No. 104/1, B.N.Reddy Nagar, Phase -1, Cherlapally, Ranga Reddy District, Hyderabad -500062. Represented by it's Propritrix Mrs. K. Kotaru Kameswari.
**2. Mrs. KOTARU KAMESWARI,**
W/o Sri. K.V.RAMANA RAO,
R/o H.No. 11-3-267/5 &6, Flat no. 302, Sai Heaven, Shahbazguda, Madhura Nagar, Warasiguda, Hyderabad - 500061.
Proprietrix of M/s Powermech Enterprises.
**3. Mr. K.V.RAMANA RAO,**
S/o Sri K.KRISHNAARJUNA RAO,
R/o H.No. 11-3-267/5 &6, Flat no. 302, Sai Heaven, Shahbazguda, Madhura Nagar, Warasiguda, Hyderabad - 500061.
Whereas O.A. No. 388 of 2024 was listed before Hon'ble Registrar on 23rd September 2024.
Whereas this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs 40,91,718.90 (Forty Lakhs Nine One Thousand Seven Hundred and Eighteen Rupees and Ninety Paise) (application along with copies of documents etc., annexed)
In accordance with sub-section (4) of Section 19 of the Act, you, the defendants are directed as under:-
(i)To Show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii)To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii)You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv)You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and /or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v)You shall be liable to account for the sale proceeds realised by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Debts Recovery Tribunal -II on 04th November 2024 at 10:30 AM failing which the application shall be heard and decided in your absence.
Given under my hand and seal of the Tribunal on this the 27th day of September 2024.
**By order of the Tribunal**
**REGISTRAR**
**DEBTS RECOVERY TRIBUNAL- II**
**HYDERABAD.**

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-2, 1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD**
**OA NO 916 OF 2023**
Between:
UNION BANK OF INDIA ...APPLICANTS
AND
SINGAMANENI NARAYANA ....DEFENDANTS
To,
1. SINGAMANENI NARAYANA
Son of Sri Chandrappa, Major, R/o 1-103, Malyavantham Bathalapalli Mandal , Sri Satya Sai District
Andhra Pradesh-515661
2.B LAKSHMI NARAYANA
S/o Sri B Kullayappa, Major
Vekatagaripalli, Bathalapalli
Mandal Sri Sathya Sai District
Andhra Pradesh-515661
SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEF PRAYED SHOULD NOT BE GRANTED
Whereas the **OA No. 916 of 2023** was listed before the Hon'ble Presiding Officer on 14-11-2024.
Whereas, this Hon'ble Tribunal is pleased to issue Summons/Notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debof **RS.33,76,814.70 ps**
In accordance with sub-section (4) of Section 19 of the Act, you the defendants are directed as under:
i)To show cause within thirty days of the serve of summons as to why relief prayed for should not be granted.
ii)To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application.
iii)You are restrained from dealing with or disposing of secured assets or such other assets ad properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties.
iv)You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v)You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before the Registrar, on **14-11-2024** at 10:30 A.M. failing which the application shall be heard and decided in your absence.
Given under my hand and the seal of this Tribunal on this 04th day of Oct-2024.
**Registrar**
**Debts Recovery Tribunal-2**
**Hyderabad.**

## సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం..

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి..



సీఎం రిలీఫ్ ఫండ్‌ను లబ్దిదారులకు అందిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి..

**నేరెడ్‌మెట్, అక్టోబర్15, ప్రభాతవార్త:** సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఓ వరం లాంటిదని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌కు చెందిన ఎం. శ్రీనివాస్ గౌడ్ సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా మంగళవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన కుటుంబ సభ్యులకు 60,000 వేల చెక్కును ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వారికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్‌కు అర్హులైన వారి కోసం తమ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా కౌంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మండల విజయ్‌కుమార్, నవీన్, సుకేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ ఆలయం ధ్వంసం చేయడం బాధాకరం..

### నిందితుడిని కఠినంగా శిక్షించాలి: కార్పొరేటర్ రాజ్యలక్ష్మి..



విలేకరులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి..

**నేరెడ్‌మెట్, అక్టోబర్15, ప్రభాతవార్త:** సికింద్రాబాద్ కమ్మరిగూడలోని ముత్యాలమ్మ ఆలయాన్ని ధ్వంసం చేయడం చాలా బాధకరమని, అమ్మవారి ఆలయాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వినాయక్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. మంగళవారం ఆమె స్థానిక కార్పొరేటర్ కొంతం దీపికతో కలసి అమ్మవారి ఆలయాన్ని దర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అమ్మవారి ఆలయాన్ని ధ్వంసం చేసిన వారు ఎంతటివారైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్, జ్యోతి, సాయి సురేష్, శ్రీకాంత్యాదవ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మొగులయ్య స్థలానికి రక్షణ కల్పిస్తాం

### - జానకి, తహసీల్దార్, హయత్‌నగర్



మొగులయ్యతో మాట్లాడుతున్న తహశీల్దార్, సీఐ

**హయత్‌నగర్, అక్టోబరు 15 ప్రభాతవార్త:** కిన్నెర వాయిద్యకారుడు పద్మశ్రీ మొగులయ్యకు ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని ఆక్రమించడానికి యత్నించినా, ప్రహరీ ధ్వంసం చేసినా కఠిన చర్యలు తప్పవని హయత్‌నగర్ తహశీల్దార్ హెచ్చరించారు. ప్రభుత్వం కేటాయించిన స్థలానికి మొగులయ్య ప్రహరీ ఏర్పాటు చేసుకోగా గుర్తు తెలియని వ్యక్తులు దానిని ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ ఆదేశాల మేరకు హయత్‌నగర్ తహశీల్దార్ జానకి, హయత్‌నగర్ సీఐ నాగరాజులు మంగళవారం అక్కడకు చేరుకుని మొగులయ్యతో మాట్లాడి 600 గజాల స్థలాన్ని సర్వేచేసి హద్దులు చూపి అతనికి భరోసా కల్పించారు. మొగులయ్యకు తాము అండగా ఉంటామని వారు తెలిపారు. ప్రహరీ ధ్వంసం చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలపగా... నిందితులను పట్టుకుని చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ సీఐకి సూచించారు. కార్యక్రమంలో సర్వేయర్ జ్యోతి, ఆర్.ఐ రాసాల నర్సింహయాదవ్ ఉన్నారు.

## ఏపీ వరద బాధితులకు రూ. 6 లక్షలు అందజేత



సీఎం చంద్రాబాబునాయుడుకు డీడీని అందజేస్తున్న నాయకులు

**తార్నాక, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** ఏపీలో వరద బాదితులకు అండగా పరిటాల విజయ్ కుమార్, అడుసుమిల్లి చిట్టి వీరయ్య, తలశిల సీతారామయ్య, నరేంద్రబాబు కాట్రగడ్డ, నల్లారి ప్రసాద్, తోట చంద్రమౌళి తధితరులు నిలిచారు. వీరందరు కలిసి రూ. 6 లక్షలను ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి సహాయ నిధికి అందజే స్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు తార్నాకలో మళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తాము అందర ము ఒక వేదికపైకి వచ్చి ఏపీ వరదబాధితుల కోసం రూ. 6లక్షల విరాళాలను సేకరించి వచ్చిన మొత్తాన్ని డీడీ రూపంలో సీఎం నారా చంద్రబాబునాయుడుకు అందజేసినట్లు చెప్పారు. విరాళాల సేకరణకు సికింద్రాబాద్ టీడీపీ ఇంచార్జి వల్లారపు శ్రీనివాస్, విజయ్ కుమార్ ఎంతో కృషి చేశారని చెప్పారు. విరాళాలను సేకరిం చేందుకు తమను ప్రోత్సహించిన వారికి కృతజ్ఞతలన్నారు. వరద బాదితులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని వారు కోరారు.

## విస్తరణ పనులను వేగవంతం చేయాలి

### -యూటర్న్ సమస్యను పరిష్కరించాలి : కార్పొరేటర్



ట్రాఫిక్ అడిషనల్ డీసీపీతో మాట్లాడుతున్న కార్పొరేటర్

**హయత్‌నగర్, అక్టోబరు 15 ప్రభాతవార్త:** జాతీయ రహదారిపై వనస్థలిపురం నుంచి హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ వరకు మధ్యలో యూటర్న్ లేకపోవడం వల్ల కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రోడ్డు విస్తరణ అనంతరం భాగ్యలత కాలనీవద్ద పుట్‌ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి కోరారు. ఈమేరకు డివిజన్ పరిధిలోని ఆయా కాలనీల ప్రతినిధులతో కలిసి అడిషనల్ ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్పొరేటర్ మంగళవారం నేషనల్ హైవే, ట్రాఫిక్ అధికారులతో కలిసి భాగ్యలత కాలనీ సమీపంలో జాతీయ రహదారి విస్తరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... 3కిలో మీటర్ల మేర హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ సమీపంలో మినహా ఇతర ప్రాంతంలో యూటర్న్ లేకపోవడం, పలుచోట్ల పనులను నిలిపివేయడం కూడా ప్రజలకు ఇబ్బందిగా మారిందన్నారు. సాధ్యమయినంత త్వరలో పనులను పూర్తిచేయడంతో పాటు ప్రజలకు అనువుగా ఉండేలా యూటర్న్‌లు ఏర్పాటుచేయాలని కోరారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఆయా కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మార్కెట్ సభ్యుల సంక్షేమం కోసం రాజీ లేకుండా కృషి చేస్తాం : విట్టల్‌నాయక్



పరమేశ్వర్‌రెడ్డిని కలిసిన మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ విఠల్‌నాయక్

**కుషాయిగూడ, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** మార్కెట్ సభ్యుల సంక్షేమం కోసం రాజీలేకుండా అహర్నిశలు కృషి చేస్తామని మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ విట్టల్ నాయక్ పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలో సీనియర్ కాంగ్రెస్ నాయకులుగా తెలంగాణ ఉద్యమ నేతగా కృషి చేస్తున్న విట్టల్ నాయక్ సేవలను గుర్తించి మేడ్చల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ద్వారానే రాష్ట్ర పురోగతి సాధిస్తుందన్నారు. గత పది సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ పార్టీ పాలనలో ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురి అయ్యారని వారి అరాచకాలను భరించలేక ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టి ప్రభుత్వానికి ఏర్పాటు చేయడానికి సహకరించారు అన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి సాధిస్తుందన్నారు. మార్కెట్ కమిటీ సభ్యుడిగా పూర్ణ యాదవ్ ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

### -ఎసిపి శ్యాంసుందర్



అమ్మవారి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎసిపి శ్యాంసుందర్, పిటి శంకర్ ముదిరాజ్ తదితరులు

**మలక్‌పటే అక్టోరు15, ప్రభాతవార్త :** ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని మలక్‌పేట ఏసిపి శ్యాంసుందర్ పేర్కొన్నారు. మలక్‌పేట శ్రీ పోచమ్మ దేవాలయంలో శ్రీధర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గామాత విగ్రహం వద్ద ఏసిపి శ్యాంసుందర్ ,చాదర్‌ఘాట్ డిఐ సైదులు శ్రీ పోచమ్మ దేవాలయం మాజీ చైర్మన్ పిటి శంకర్ ముదిరాజ్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎసిపి శ్యాంసుందర్ మాట్లాడుతూ... అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి ఉత్సవాలను సంతోషంగా జరుపుకోవాలని కోరారు. అనంతరం భక్తిశ్రద్ధలతో అమ్మవారి విగ్రహాన్ని మలక్‌పేట అగ్రికల్చరల్ కార్యాలయం, హౌసింగ్ బోర్డ్ కాలనీ ,చాదర్‌ఘాట్ ,లిబర్టీ ,మీద ట్యాంక్‌బండ్‌లో నిమజ్జనానికి తరలించినట్లు పిటి శంకర్ ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హరీష్, శ్రీధర్, నరేంద్ర ముదిరాజ్, రాజు, గోపి ,సత్యనారాయణ, వినయ్ కుమార్, రాజేష్, ప్రవీణ్, ఆకాష్, మహేష్, శివ, బాలజీ, తదితరులు పాల్గొన్నారు.

## శివారు కాలనీలలో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలి : లచ్చిరెడ్డి



జిఎంకు వినతిపత్రం అందజేస్తున్న లచ్చిరెడ్డి, తదితరులు

**వనస్థలిపురం అక్టోబరు15, ప్రభాతవార్త :** బిఎన్ రెడ్డి నగర్ డివిజన్ శివారు కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని శివారు కాలనీల ప్రతినిధులు స్థానిక కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో మంగళవారం కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కాలనీల ప్రతినిధులతో కలిసి వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డిని వనస్థలిపురంలోని ఆయన కార్యాలయంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా లచ్చిరెడ్డి డ్రైనేజీ సమస్యలను జిఎం దృష్టికి తీసుకువచ్చారు. సమస్యను పరిష్కరించాలని లేని యెడల ధర్నా కార్యక్రమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో డిజిఎం రాజగోపాల్, వివిధ కాలనీల ప్రతినిధులు నందకిషోర్, చిత్త రంజన్, శ్రీశైలం, సత్యనారాయణ, యాదిరెడ్డి, రాజు గౌడ్, పాండు, రంగారెడ్డి, యాదయ్య, శశికాంత్, తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి విద్యార్థులకు అండగా ఉంటా : ఎమ్మెల్యే బీఎల్ఆర్



ఎంబీబీఎస్ విద్యార్థికి విద్యా దీవెన కింద చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

**నాచారం, అక్టోబర్ 10 ప్రభాతవార్త:** ఉప్పల్ నియోజక వర్గంలోని పేదింటి విద్యార్థులకు తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీనిచ్చారు. నాచారం రాఘవేంద్రనగర్‌కు చెందిన ఎండి ఖాజా కుమారుడు ఎండి ఒమర్ ఫరూక్‌కు బీఎల్ఆర్ విద్యాదీవెన పథకం ద్వారం మొదటి సంవత్సరం ఫీజు రూ. 29వేల చెక్కును ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీఎల్ఆర్ మాట్లాడుతూ ఫరూక్‌ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు కష్టపడి చదివి ర్యాంకులు సాధిం చాలన్నారు. పేద విద్యార్థులకు తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్, విఠల్ యాదవ్, రాంచందర్, భూపాల్ రెడ్డి, దాసరి కర్ణ, వేముల మారయ్య, అజ్మీరి, కట్టబుచ్చన్న గౌడ్, చంద్ర శేఖర్, సంజన, యాదగిరి, వెంకట్ రెడ్డి, బాల్‌రాజ్, శేఖర్ గౌడ్, లావణ్య, భాగ్య, మల్లయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్ కార్పొరేషన్ కో-ఆప్షన్ సభ్యుడు రఘునందనాచారికి పితృ వియోగం

**సరూర్‌నగర్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** పూర్వ సరూర్‌నగర్ మండల పరిషత్‌లోని బాలాపూర్ గ్రామ మాజీ సర్పంచ్, ప్రస్తుత బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కో-ఆప్షన్ సభ్యుడు గుండోజు రఘునందనాచారికి పితృ వియోగం కలిగింది. ఆయన తండ్రి అయిన వయో వృద్ధుడు గుండోజు రాఘవాచారి వృద్ధాప్య అనారోగ్య కారణాల వల్ల మంగళవారం వారి స్వగ్రామమైన బాలాపూర్‌లోని నివాసంలో కన్ను మూశారు. అయితే గ్రామంలో అత్యంత వయో వృద్ధుడైన రాఘవాచారి మృతితో బాలాపూర్‌లో విషాద ఛాయలు అలముకున్నాయి. సౌమ్యుడైన ఆయన మృతి పట్ల పలువురు విచారం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పితృ వియోగంలో ఉన్న రఘునందనాచారిని ఆయన సోదరుడు గుండోజు రాజుచారిని బాలాపూర్‌కు చెందిన ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, పలువురు గ్రామ ముఖ్యులు, గ్రామస్తులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## మద్యానికి బానిసైన వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య

**సరూర్‌నగర్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** మద్యానికి బానిసైన ఓ వ్యక్తి ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం పెంజర్ల గ్రామానికి చెందిన కె.మల్లేష్ కురుమ (45) కూలీ పనులు చేస్తూ గత ఏడు నెలలుగా బడంగ్‌పేట్ పాత గ్రామంలో నివాసం ఉంటున్నాడు. కాగా మద్యానికి బానిసైన మల్లేష్ సోమవారం రాత్రి ఇంట్లో దూలానికి తాడుతో ఉరి వేసుకొని బలవర్మరణానికి పాల్పడ్డాడు. అయితే పక్కన నివాసం ఉంటున్న పస్తం భీమయ్య అనే వ్యక్తి మల్లేష్ ఆత్మహత్య చేసుకొని ఉండడాన్ని గమనించి మీర్‌పేట్ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. ఈ మేరకు పోలీసులు సంఘటనా ప్రాంతానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఈ నేపథ్యంలో మృతుని సంబంధికులు ఎవరైనా ఉంటే మీర్‌పేట్ పిఎస్ (ఫోన్: 8712662646, 8712662303)కు సమాచారం ఇవ్వాలని ఇన్స్పెక్టర్ కీసర నాగరాజు కోరారు. కేసును నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మతిస్థిమితం లేని వృద్ధుడి అదృశ్యం..

**నేరెడ్‌మెట్, అక్టోబర్15, ప్రభాతవార్త:** మతిస్థిమితం లేని ఓ వృద్ధుడు అదృశ్యమైన సంఘటన నేరెడ్‌మెట్ పోలిస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేరెడ్‌మెట్ పి.బి కాలనీకి చెందిన లక్ష్మణ్‌రావు (78) మానసిక స్థితి సక్రమంగా లేకపోవడంతో కుటుంబ సభ్యులతో కలసి నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 12వ తేదీనా ఇంట్లో ఎవ్వరికి చెప్పకుండా వెళ్ళి తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబసభ్యులు తెలిసిన, బంధువుల ఇళ్ళలో వెతికినా ఆచూకి తెలియకపోవడంతో నేరెడ్‌మెట్ పోలీసులకు ఫిర్యాదు చేసారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## టియుసిఐలో ఐఎఫ్‌టియు విలీన సభ 20న

చిక్కడపల్లి, అక్టోబరు 15 ప్రభాతవార్త: టియుసిఐలో ఐఎఫ్‌టియు విలీన సభ 20న ఐఎఫ్‌టియు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరుగుతుందని కమిటీ హైదరబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ఎల్.పద్మ, వి.ప్రవీణ్ తెలిపారు. మంగళవారం విద్యానగర్‌లోని మార్క్స్ భవన్‌లో ఐఎఫ్‌టియు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశసంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడమే కాకుండా కార్మికవర్గ హక్కులను హరించి వేస్తున్నారని, పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్‌కోడ్స్‌గా మార్చి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మార్చడాన్ని నిరసిస్తూ పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

## మంచినీటి సంరక్షణకు కృషి : చింతల



కాలనీలో పర్యటిస్తున్న చింతల అరుణసురేందర్‌యాదవ్

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** కలుషిత నీటిని రూపుమాపడంతో పాటు మంచినీటి సంరక్షణ కోసం కృషి చేస్తామని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణసురేందర్‌యాదవ్ పేర్కొన్నారు. సీవారేజ్ పైపులైన్ వ్యర్థాల తొలగింపు, ఇంటింటా ఇంకుడు గుంత నిర్మాణంలో భాగంగా సీవారేజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీ భూగర్భ జలాలు పెంచడమే లక్ష్యంగా 90 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా మంగళవారం నాగోల్ డివిజన్ లోని పలు కాలనీలలో జలమండలి ఎండి అశోక్‌రెడ్డి, జనరల్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి కార్పొరేటర్ పర్యటించి సమస్యలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజానికి మెరుగైన నీటి సంరక్షణ, పారిశుధ్యాన్ని నిర్ధారిస్తూ నీటి కొరత, మురుగునీరు పొంగిపొర్లుతున్న సవాళ్లకు శాశ్వత పరిష్కారాలను అందించడం కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి డైరెక్టర్ స్వామి, సిజిఎల్ నాగేశ్వర్, జిఎం శ్రీనివాస్‌రెడ్డి, డీజీఎం మాధవి, మేనేజర్ అర్చన, రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రో కబడ్డీ క్రీడాకారులకు అండగా నిలుస్తాం : ఉప్పల



విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్త

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** ప్రో కబడ్డీ క్రీడాకారులకు ఉప్పల ఫౌండేషన్ అండగా నిలుస్తుందని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్త పేర్కొన్నారు. అండర్ 14 ప్రో కబడ్డీ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన నాగోల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు యూనిఫాం, షూస్ నీ ఏసిపి నరేష్‌రెడ్డితో కలిసి మంగళవారం ఉప్పల శ్రీనివాస్‌గుప్తా క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉప్పల మాట్లాడుతూ క్రీడాకారులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తిని వెలికి తీయాలని అన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించి సమాజానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం క్రీడాకారులకు అన్ని విధాలా ప్రోత్సాహాన్ని అందిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల విద్యార్థులను అభినందించారు. ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో రాణించాలని చిన్నప్పటి నుండి క్రీడల మీద ఆసక్తి పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కోచ్ శంకర్, మమత, వెంకటేష్, రవికుమార్, జయప్రద, మాధవి, విమల తదితరులు పాల్గొన్నారు.

## ప్రొ.సాయిబాబా కుటుంబ సభ్యులను పరామర్శించిన మైనంపల్లి



ప్రొఫెసర్ సాయిబాబా కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి

**మల్కాజిగిరి అక్టోబరు15, ప్రభాతవార్త :** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని జోహర్ నగర్‌లో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతు రావు కామ్రేడ్ సాయిబాబా నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్, నాయకులు బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, జిఎన్ .వీ సతీష్ కుమార్, బి.కె శ్రీనివాస్ గుండా నిరంజన్, పిట్టల శ్రీనివాస్, సంతోష్ రాందాస్, డివిజన్ అధ్యక్షుడు వినోద్ యాదవ్, సంపత్ గౌడ్, ఉమేష్ సింగ్, వైనాల ప్రవీణ్, సత్యనారాయణ ఫారూఖ్, వెంకటేశ్వర రావు, చుంకు శ్రీనివాస్, సందీప్ గౌడ్, రఘు యాదవ్, షకీల్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## శాసన మండలి ప్రతిపక్ష నేతగా మధుసూదన చారి నియమితులవడం అభినందనీయం : మునావర్ ఖాన్



మధుసూదన చారిని అభినందిస్తున్న మునావర్ ఖాన్ తదితరుల

**మలక్‌పేట అక్టోబరు15, ప్రభాతవార్త :** శాసనమండలి ప్రతిపక్ష నేతగా సిరికొండ మధుసూదన చారి నియమితులవ్వడం అభినందనీయమని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ,చంచల్ గూడ మర్కాజి అంజుమన్ ఇ మెహదవియ కమిటీ అధ్యక్షుడు మునావర్ ఖాన్ పేర్కొన్నారు. మలక్‌పేట్ నుంచి మునావర్ ఖాన్ నాయకులు కార్యకర్తలతో కలిసి తరలివెళ్లి శాసనమండలి ప్రతిపక్ష నేతగా నియమితులైన మధుసూదన చారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నసిర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు మెరుగైన సేవలు

### -జలమండలి డిజిఎం హస్మత్ అలి



నూతన డిజిఎం హస్మత్ అలీని అభినందిస్తున్న చౌకి రవి కుమార్, బాబు శ్రీనివాస్ తదితరులు

**మలక్‌పేట అక్టోబరు15, ప్రభాతవార్త :** వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తామని మలక్‌పేట జలమండలి డిజిఎం హస్మత్ స్మత్ అలీ పేర్కొన్నారు. మలక్‌పేట జలమండలి డిజిఎంగా నూతనంగా నియమితులైన హస్మాత్ అలిని మలక్‌పేట జలమండలి కార్యాలయంలో కాంగ్రెస్ ఓబిసి సెల్ వైస్ చైర్మన్ చౌకి రవి కుమార్, గ్రేటర్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బాబు శ్రీనివాస్‌లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను అందజేసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా హస్మత్ అలీ మాట్లాడుతూ...ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

### చంచల్ గూడ జూనియర్ డిగ్రీ కళాశాల భవన సముదాలను పరిశీలించి ఎమ్మెల్యే, కలెక్టర్



చెంచల్‌గూడ కూడా డిగ్రీ కళాశాల భవనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బలాల ,కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి తదితరులు

**మలక్‌పేట అక్టోబరు15, ప్రభాతవార్త :** చంచల్ గూడలో నూతనంగా నిర్మిస్తున్న జూనియర్, డిగ్రీ కళాశాల భవన సముదాయాలను మలక్‌పేట్ నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్ బలాల, నగర కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వివిధ శాఖల అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలాల మాట్లాడుతూ....నూతనంగా ప్రాథమిక ఉన్నత పాఠశాలను నిర్మించడానికి కొత్త ప్రతిపాదనలను రూపొందించాలని నగర కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు ,నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.